క్లుప్తంగా

కొండలమ్మకు మొక్కుల చెల్లింపు

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకునేందుకు ఆలయంలో ఆదివారం క్యూలో భక్తులు అధికసంఖ్యలో బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తగు ఏర్పాట్లు చేశారు.

కార్మికులకు చీరల పంపిణీ



పామర్రు: పామర్రు పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు దాత బొమ్మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో ఆదివారం చీరల పంపిణీ చేశారు. స్థానిక ఆరేపల్లి కల్యాణ మండలంలో ఈ కార్యక్రమం జరిగింది. దాత మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని పేదలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, విజయవాడ కృష్ణా మిల్క్‌యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు జిల్లా సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, మండల సచివాలయ అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సత్కారం



పామర్రు: ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల వర్ధంతిని స్థానిక హితమ్ పబ్లిక్ స్కూల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 12 మంది కళాకారులను సత్కరించారు. కళాపీఠం అధ్యక్ష, గౌరవాధ్యక్షులు కాటూరి వెంకటమురళీకృష్ణ, కోటి పాండురంగారావు మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను కళాకారులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. హితమ్ స్కూల్ ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్‌రెడ్డి, పాస్టర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల, సభ్యులు అరవపల్లి రావు, పరిశ వెంకట నాంచారయ్య పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్యశిబిరం



గుడివాడ టౌన్: లయన్స్‌క్లబ్ గుడివాడ సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక బేతవోలు హైస్కూల్లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కంటి, దంత, జనరల్ సర్జరీ, మహిళలకు సంబంధించిన వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు విస్సంశెట్టి కిషోర్ మాట్లాడుతూ రోగులకు ఉచిత మందులు ఇస్తామన్నారు. క్లబ్ కార్యదర్శి ఉప్పలపాటి సతీష్, కోశాధికారి గుడివాడ వేణుగోపాల్, జోన్ చైర్మన్ అప్పారావు, కృష్ణారావు, శివశంకర్, దండెం శివ పాల్గొన్నారు.

వడ్డెర్ల సంక్షేమానికి కృషి చేయాలి



గుడివాడ టౌన్: వడ్డెర్ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గంజి దయాకర్ అన్నారు. ఎన్జీవోస్ హోమ్‌లో ఆదివారం సంఘం కృష్ణా జిల్లా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన దయాకర్ మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరారు. వడ్డెర సామాజిక వర్గంలో అధిక శాతం కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వృత్తిదారుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 50 వేలు నగదు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ సీహెచ్. ఎస్.ఎన్. మల్లేశ్వరరావు, కో- కన్వీనర్ బి. దుర్గారావు, సభ్యులు జి.వీరభద్రం, టి.నాగమ్మ, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్



ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

కనుమూరు(పామర్రు): పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని కనుమూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను 99 శాతం నెరవేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. విద్యారంగంలో అనేక మార్పులను చేసి ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతోందన్నారు. వైద్య, విద్యా రంగాలలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి ప్రతి పేద వాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఆర్బీకేల ద్వారా విత్తనం నుంచి కొనుగోలు వరకు పలు రకాల సేవలను అందిస్తూ రైతు పక్షపాతిగా జగన్ ఉన్నారని అన్నారు. ప్రజలు అందరూ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు పావని, పీ రత్నకుమారి, నాయకులు యార్లగడ్డ రవీంద్రబాబు, కొడాలి సురేష్, కుంపటి నాగరాజు, అంబేడ్కర్, ఆంజనేయులు, రాయవరపు రాజశేఖర్, వీఆర్వో నాగభూషణం, ఈఓపీఆర్డీ జయప్రకాష్, కార్యదర్శి సోమేశ్వరరావు, శ్రీరామిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక పురోగతే లక్ష్యం

కూచిపూడి(మొవ్వ): పేదల ఆర్థిక పురోగతి, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని, అది వైఎస్సార్ సీపీ పాలనలోనే జరిగిందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మొవ్వ మండలం కూచిపూడిలో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం, రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్ భవనం, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన జగనన్న కాలనీ రోడ్డును ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలకు సాధ్యమైనంత మంచి చేశాం కాబట్టే తాము గర్వంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, ఎంపీటీసీ వెలగం వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, ఉప సర్పంచ్ కైలా లక్ష్మి, సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు కొండవీటి అమరబాలేశ్వరరావు, కైలా రామారావు, కాటూరి శ్రీకాంత్, లంకపల్లి సుబ్రమణ్యం, కే నాగభూషణం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మొవ్వ మండలం కూచిపూడిలో భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

అద్భుతం.. అనివేటి మహామండపం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి కారుమూరి, ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కై కలూరు: అతిపెద్ద అనివేటి మహా మండపాన్ని కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. సుమారు రూ.5.50 కోట్ల దాతల విరాళంలో ఈ మండపాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) నిర్మించారు. మండపం వద్ద ఎమ్మెల్యే డీఎన్నార్, ఆయన సతీమణి వీరాకుమారి, కుమారులు వినయ్, శ్యామ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఇంత పెద్ద మండపాన్ని ఆకర్షణీయంగా అద్భుతంగా నిర్మించేందుకు ఎమ్మెల్యే డీఎన్నార్ ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ అడిగిన వెంటనే మండప నిర్మాణానికి స్థలం కేటాయించిన ఆకివీడు జమీందారు పులవర్తి లక్ష్మణస్వామి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారం ఎప్పటికీ మరువనన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంటరమణ మాట్లాడుతూ అనివేటి మండపాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డీఎన్నార్ అభినందనీయులన్నారు. కొల్లేరు ప్రజలు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. మండప నిర్మాణంలో రూ.54 లక్షల సాయం అందించిన పల్లెవాడకు చెందిన జుంగా మోహన్ కుటుంబ సభ్యులు, రూ.27లక్షలు అందించిన కేటీఆర్ కన్‌స్ట్రక్షన్ రామచందర్, మరి కొందరు దాతలు, నిర్మాణ మేస్త్రీలు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ సత్కరించారు. పెద్దింట్లమ్మ ప్రసాదాలను ఈవో కేవీ గోపాలరావు ప్రజలకు అందించారు. ఏలూరు పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీలు కురేళ్ళ బేబీ, ముంగర విజయ నిర్మల, రాష్ట్ర వడ్డి డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం ఏలూరు జిల్లాకు సరిహద్దు కావడంతో వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు నందివాడ ఎస్సై ఎస్.చంటిబాబు తెలిపారు. సరిహద్దుల్లో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమతిలేని ఏ విధమైన వస్తువులు, నగదు, మద్యం తరలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఎన్నికలు సమీపంలో ఉండటంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



అమ్మవారికి పూజలు చేస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

గుడివాడ టౌన్: స్థానిక వాసవీ చౌక్‌లో వేంచేసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారి ఆత్మార్పణా దినోత్సవం నిర్వహించారు. తొలుత అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం పుష్పాలంకరణచేసి పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పాలక వర్గ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య ప్రముఖులు నారాయణ మురళీకృష్ణ, సముద్రాల వెంకట జగ్గారావు, టంగుటూరి వెంకట సుబ్బారావు, ఐతా గోపాలకృష్ణ, తిరివీధి శ్రీరాములు, బొగ్గారపు తిరుపతయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 25 మంది యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి

ఎమ్మెల్యే అనిల్‌కుమార్



మంటాడ ఆలయంలో స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు తమ ప్రాంతంలోని గుడి, బడిని అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మంటాడ వెంకటేశ్వస్వామి దేవస్థానంలో భక్తుల సహకారంతో నిర్మించిన ఈఓ ఆఫీస్ రూమ్, సీసీ రోడ్డు, షెడ్డును ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రసిద్ధి చెందిన మంటాడ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మాధవీలత, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ ఎస్.వీ రమ్య, ఎంపీటీసీ సభ్యులు మేరుగ లక్ష్మి, రాజ్యలక్ష్మి, ధర్మకర్తలు కోడెబోయిన కోటేశ్వరరావు, ధూళిపూడి వీరకోటేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వరరావు, పండలనేని జ్యోత్స్న, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, పండలనేని సాంబశివరావు పాల్గొన్నారు.

ఘనంగా శేషసాయి మందిర వార్షికోత్సవం



ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

కురుమద్దాలి(పామర్రు): పామర్రు మండల పరిధి కురుమద్దాలి గ్రామంలో ఆదివారం శేషసాయి మందిర వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాబా వారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు తోలేటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భక్త బృంద కమిటీ ప్రతినిధులు కాట్రగడ్డ మురళీకృష్ణ, కాజా అమ్మాజీ, బలుసు సువర్ణ లక్ష్మీ, శెట్టి పల్లి ఉషారాణి, గాయత్రీ , కాట్రగడ్డ రాంబాబు, కొసరాజు రాంబాబు, టైలర్ కోటేశ్వరరావు, మండవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

గుడివాడ టౌన్: వాసవీక్లబ్ గ్రేటర్ బేతవోలు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం బేతవోలు ఆనందేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో జరిగింది. వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ కొత్తాగ ణేష్‌బాబు నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎస్. ఈశ్వరరావు, కార్యదర్శిగా ఎంవీ కృష్ణారావు, కోశాధికారిగా కె ఆనంద్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజినీ కుమారి, డైరక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెనమకూరులో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



మండవల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తోట్లవల్లూరు: మండలంలోని పెనమకూరులో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1987–88వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా సాగింది. 35 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలను చూసి పూర్వ విద్యార్థులు పరవశించిపోయారు. తమకు పాఠాలు నేర్పిన గురువులు పామర్తి వెంకటరామయ్య, పాల్, తులసి, వెంకటేశ్వరరావును సత్కరించడంతోపాటు నూతనవస్త్రాలు, జ్ఞాపికలు బహూకరించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని బి.నాగేశ్వరరెడ్డి, జే. చంద్రశేఖర్ రెడ్డి, మట్టా అమృతబాబు, డి. ఆనంద్‌కుమార్, నాగేంద్ర, జహీర్, వాణీశ్రీ, హర్షవర్ధని పర్యవేక్షించారు.

పూర్వ విద్యార్థుల సందడి

మండవల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 20 ఏళ్ల అనంతరం ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుని సందడి చేశారు. గురువులు ఎం.ఎస్.ఎస్ కుమార్, జానకి రామారావు, కొండయ్య, పి.వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, పీఈటీ విజయ్, రామారావు, రత్న కుమారు, సుబ్రహ్మణ్యం, నజీరున్నీసా బేగం, కరుణ, మహాలక్ష్మిని సత్కరించారు. గురువులు మాట్లాడుతూ అందరి చిరునామాలు సేకరించి ఒకేచోట కలుసుకోవడానికి ఏర్పాట్లు చేసిన గుడివాడ గణేష్, చొప్పరపు విజయ్, గోనుగుంట మోహన రంగ, డి.కుసుమ కుమార్, జి.సతీష్, కె.వెంకటేశ్వరరావును అభినందించారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

మొవ్వ: మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఏపీఎం చేబ్రోలు ప్రధానరావు తెలిపారు. స్థానిక మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

పమిడిముక్కల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కులు పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తెలిపారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పాల్గొంటారన్నారు.

రేపు మండలసమావేశం

మొవ్వ: మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.చంద్రశేఖరరావు తెలిపారు.

విద్యావ్యాప్తికి అడుసుమిల్లి కృషి

గుడ్లవల్లేరు: గ్రామంలో సాంకేతిక విద్యా వ్యాప్తికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఏఏఎస్‌ఎం అండ్ వీవీఆర్ ఎస్ఆర్ పాలిటెక్నిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత అడుసుమిల్లి అశ్వర్థ నారాయణమూర్తి అని మేనేజింగ్ ట్రస్టీ కొడాలి వెంకటకృష్ణారావు పేర్కొన్నారు. గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో శనివారం నారాయణమూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి, వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలేజీ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కరుణకుమార్, రాజశేఖర్, డైరెక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఘంటసాలకు నివాళులు

గుడివాడ టౌన్: ప్రముఖ సినీ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి ఆదివారం నిర్వహించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలకు గుడివాడ కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య వేదిక ఫంక్షన్ హాల్లో ఘంటసాల పాటల పోటీలు నిర్వహించారు. సమాఖ్య గౌరవాధ్యక్షుడు బి.రామ్మోహనరెడ్డి, అధ్యక్షుడు విన్నకోట సత్యనారాయణ, కోశాధికారి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి బీవీ సత్యం, నాగరాజు, రమణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా వైఎస్ జగన్

ఎమ్మెల్యే డీఎన్నార్



గన్నవరంలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: సంక్షేమ పాలనకు చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. గన్నవరంలో రూ.88.34 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్తే ఆదివిష్ణు, సర్పంచ్ గుడివాడ శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుడివాడ ప్రసాద్, ఉపసర్పంచ్ తలపంటి ఆంజనేయులు, గుడివాడ తమ్మిస్వామి, మెండ సురేష్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,470 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు.

సేవారత్న అవార్డు పొందటం అభినందనీయం



పామర్రు: గ్రామానికి చెందిన సాహితీ వేత్త, సామాజిక సేవా కర్త పీఎంఎస్ ప్రసాద్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా సేవారత్న అవార్డు ఇవ్వడం అభినందనీయమని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో అవార్డు గ్రహీతను పలు సంఘాల నేతలు ఆదివారం సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ పీఎంఎస్ ప్రసాద్ 40 ఏళ్లుగా జర్నలిజంలో ఉంటూ ఎన్నో రచనలను రూపొందించి ఎంతో మంది చేత శభాష్ అని పించుకున్నారన్నారు. లయన్స్ క్లబ్, మానవతా సేవాసంస్థ, వాసవీ క్లబ్, కళా పరిషత్, సీనియర్ సిటిజన్సు అసోసియేషన్, విశ్వ హిందూ పరిషత్, రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు ప్రసాద్, గిరిజ దంపతులను సన్మానించారు. కళా పరిషత్ అధ్యక్షుడు నూతలపాటి త్రివిక్రమరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా నేత డాక్టరు బీవీ అప్పారావు, మానవతా సంస్థ ప్రెసిడెంట్ ఐవీఎస్ మనోహర్, సీనియర్ సిటిజన్స్ సంఘ కార్యదర్శి చిన్నం ఆదినారాయణ, మానవతా ప్రతినిధులు శీతాల ప్రసాద్, పామర్తి వెంకట నారాయణ, వెంకటరత్నం, అరిగెల బాలుడు పాల్గొన్నారు.